నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
11 అక్టోబర్
2025

అంచనాలు తారుమారు..
ఆశావహుల్లో నిరాశ!

స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్...
గ్రామల్లో నిశ్శబ్ద వాతావరణం
ఆరు వారాల తరువాతే
ఎలక్షన్లపై స్పష్టత

కోదాడ (నినాదం): స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసిన నేపథ్యంలో ప్రధాన పార్టీల కేడర్, ఆశావహుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. పంచాయతీ పాలకవర్గాలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తయ్యి ఏడాదిన్నర కాలం గడిచింది. సుదీర్ఘ కాలంగా ఎన్నికలకు కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ జీవో విడుదల చేయడంతో బీసీవర్గాలకు దక్కే స్థానాల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ సైతం విడుదల కావడంతో పెద్ద సంఖ్యలో ఆశావహులు ఎన్నికలకు సిద్ధమయ్యారు. తాజాగా ఎన్నికల నిర్వహణ నిలిచిపోనుండటం ఆశావహులు, ప్రధాన పార్టీల కేడర్లో నైరాశ్యాన్ని నింపింది. కోర్టు తీర్పు ప్రకారం కనీసం నెల రోజుల తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బీసీలకు రిజర్వేషన్లపై కోర్టులో తేలేవరకు వేచి చూస్తారా, లేక పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న దానిపైనే ఆసక్తి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ గ్రామాల్లో కొనసాగుతోంది.

పల్లెల్లో నిశ్శబ్ద వాతావరణం...
గురువారం ఉదయం నామినేషన్ల నోటిఫికేషనను ఎన్నికల కమిషన్ విడుదల చేయడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు పల్లెల్లో సందడి నెలకొంది. అక్కడక్కడ కొందరు ఆశావహులు మద్దతుదారులతో వెళ్లి నామినేషన్లు వేశారు. కాగా.. బీసీ రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్పై హైకోర్టు స్టే విధించడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవాలనుకున్న వారి ఆశలపై సాయంత్రానికి నీళ్లు చల్లినట్లయ్యింది. కొద్దిరోజులుగా అధికార యంత్రాంగం ఓటర్ల

జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బందికి శిక్ష ణ, రిజర్వేషన్ల ప్రకటన, ఎన్నికల షెడ్యూల్, నోటి ఫికేషన్ విడుదల చేయడం ద్వారా ఎన్నికలు ఉం టాయని భావించిన వారికి కోర్టు స్టేతో ఊరించి ఉసురుమనిపించినట్లయ్యింది. ఆరు వారాల తరు వాత కోర్టు విచారణ చేపట్టనుండటంతో, అప్పుడే ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది..

భగ్గుమంటున్న బీసీ సంఘం నాయకులు..
గురువారం జీవో నెం. 9 అమలుపై స్టే విధించడంతో శుక్రవారం బీసీ సంఘాల నాయకులు నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు . బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్...మట్లాడుతూ....బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో-9 చెల్లదని సీఎం రేవంత్ రెడ్డికి ముందే తెలుసని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో 50 % పరిమితి దాటుతున్నదని, ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని తెలిసి కూడా ముఖ్యమంత్రి బీసీ సామాజిక వర్గాన్ని మోసం చేస్తున్నాడని మండిపడ్డారు.రిజర్వేషన్ల కోటా పరిమితిని ఎత్తివేసే అధికారం రాష్ట్ర క్యాబినెట్‌కు లేదని, రెండు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించరని తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని రెడ్డి సామాజిక వర్గం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ కోటా కింద 2 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించిన కూడా బీసీలు అడ్డుకోలేదని, 52 శాతం పైగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి వ్యతిరేకిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రోడ్డుపైకి వచ్చి ధర్నా చేస్తామని హెచ్చరించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 14న విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థల బందుకు పిలిపిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా విజయ్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు
విజయ్ రామిరెడ్డికి శాలువా కప్పి ఆశీస్సులు అందజేసిన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయరామరెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు స్థానిక పార్టీ ముఖ్య నేతలు విజయరామిరెడ్డిని కలిసి శాలువాలు కప్పి, పుష్పగు చ్చాలు అందజేసి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును ఆయన నివాసంలో విజయరామరెడ్డి మర్యాదపూర్వ కంగా కలవ డంతో ఎమ్మెల్సీ విజయరామరెడ్డిని శాలువా కప్పి శుభాషిస్సులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ రాబోయే కాలంలో విజయరా మరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తూ పార్టీ అభ్యు న్నతికి మరిన్ని సేవలందిస్తూ ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజాసేవలో మరెన్నో జన్మదిన వేడుక లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కమలాకర్, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, లతోపాటు విజయరామరెడ్డి ముఖ్య అనుచరులు స్నేహితులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదు
సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం) : తెలంగాణ రాష్ట్రంలో పెంచిన ఆర్ టి సి ఛార్జిలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో జగత్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ఆర్ టి సి ఛార్జిలను పెంచడం అమానుష చర్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి వసులు చేసిన ధనమును పెట్టుబడిదారులకు పంచడానికే ప్రస్తుత ప్రభుత్వాలు ఉన్నాయని,ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జవా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని, వెంటనే పెంచిన ఆర్ టి సి ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్య మండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య,శ్రీనివాస్ చారి,రాజు,సామెల్, యాదగిరి,నర్సింహ, చంద్రకాంత్, గురప్ప, ఆశప్ప,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లతో ఆట..
హైకోర్టు స్టే ప్రభుత్వం వైఫల్యానికి చిహ్నం

బీసీల హక్కులు తాకట్టు పెట్టిన కాంగ్రెస్
జిల్లా మంత్రులు కమిషన్ల కోసమే పని చేస్తున్నారు
: నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం): రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లను తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన స్టే ఒక గట్టి చెంపదెబ్బ అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఘటన కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ చట్టాన్ని పక్కన పెట్టి రాజకీయ లాభం కోసం తీసుకున్న ఈ ప్రభుత్వం ఇప్పుడు న్యాయస్థానం చేతిలో తగిన పాఠం నేర్చుకుంది అని వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ వర్గాల మద్దతు కోసం తొందరపాటు నిర్ణయాలు తీసుకుందని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు సూచించిన ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాలను పట్టించుకోకుండా రిజర్వేషన్లు ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధం. బీసీ కమిషన్ నివేదిక లేకుండా అంచనాల ఆధారంగా శాతం నిర్ణయించడం చట్టాన్ని తాకట్టు పెట్టడమే అని విమర్శించారు. హైకోర్టు స్టే వెనుక రేవంత్ ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగం కారణమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టం కంటే పెద్దది ఏదీ లేదు కానీ ఈ ప్రభుత్వం చట్టాన్ని కాళ్ల కింద వేసి పరిపాలన చేస్తోందని అన్నారు. స్టేతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోవడంతో పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల్లో పరిపాలన స్తంభించిందని ఆయన వివరించారు.ఇది కేవలం రిజర్వేషన్లపై తీర్పు కాదని రేవంత్ ప్రభుత్వ అహంకారంపై తీర్పు అని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. బీసీ వర్గాల అసంతృప్తి రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతోందని కాంగ్రెస్‌పై ప్రజల్లో విరక్తి వ్యాపిస్తున్నదని ఆయన తెలిపారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నైతిక హక్కు కోల్పోయిందని తీవ్రంగా విమర్శించారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ

ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆయన అన్నారు. మంత్రులు కమిషన్ల కోసమే పని చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకూ క్రెడిట్ తమకే తీసుకోవడం హాస్యాస్పదం అని పేర్కొన్నారు.పామాయిల్ సాగులో నకిలీ మొక్కలు పంపిణీ చేసి రైతులను నష్టపరిచినా చర్యలు తీసుకోకపోవడం దారుణమని నష్టపరిహారం చెల్లించడంతో పాటు నాణ్యమైన మొక్కలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ డా. నెల్లూరి బెనర్జీ, బోయినపల్లి సురేష్, రుద్ర గాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో పాముల కలకలం
విద్యార్థులకు తప్పిన ప్రమాదం

మల్లాపూర్, అక్టోబర్ 10(నినాదం): హుస్సేన్ నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పాములు కలకలం సృష్టించాయి. శుక్రవారం మద్యాహ్న భోజన సమయంలో పాఠశాలలోని 3వ తరగతి గదిలోకి రెండు పాములు రావడాన్ని గమనించిన విద్యార్థులు బయటకు పరిగెత్తడంతో ప్రమాదం తప్పింది. గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేసారు. మద్యాహ్న భోజన కార్మికులతో పాములను చంపించారు. పక్కనే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉండ టంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాల ఆవరణలో చెట్లు, పొదలు, గడ్డితో కూడుకుని పాఠశాల చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో తరగతి గదిలోకి పాములు చేరినట్లు తెలుస్తోంది.అధికారులు చొరవ చూపి శుభ్రత చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సహ చట్టంపై ఉద్యోగులందరికీ
పూర్తి అవగాహన ఉండాలి
నార్త్ తహసీశీల్దార్ విజయ్ కాంత్ రావ్

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) : సమాచార హక్కు చట్టంపై ఉద్యోగులందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాలని నార్త్ తహశీల్దార్ నిజామాబాద్ నార్త్ తహశీల్దార్ విజయ్ కాంత్ రావ్ సూచించారు. నిజామాబాద్ నార్త్ తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నార్త్ తహశీల్దార్ విజయ్ కాంత్ రావ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి దాన్ని ప్రాధా న్యత గురించి ఉద్యోగులకు వివరించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం పి ఐ ఓ ,ఎ పి ఐ ఓ పని చేయాలని తెలిపారు. దరఖాస్తుదారుకు నిర్ణీత సమయంలో సమాచారం ఇచ్చే విధంగా చూడాలన్నారు. చట్టం పైన ఉద్యోగులందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్త్ మండల గిర్దావర్ ప్రభాకర్, శామ్యూల్, సీనియర్ సహాయకులు శ్రీలత, సెక్షన్ సహాయకులు శ్రీ లేఖ,సిబ్బంది పాల్గొన్నారు.

బిసీ లకు 42 శాతం
రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

వికారాబాద్, అక్టోబర్ 10(నినాదం) : రాష్ట్ర ప్రభుత్వం బి సీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అభివృద్ధి చేయాలనుకుంటే ఓర్వలేక కోర్టుకు వెళ్ళారని రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య అన్నారు. శుక్రవారం అందుకు నిర సనగా కొడంగల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామ రెడ్డి లో బీసీ డిక్లరేషన్ నేపథ్యంలో అమలు చేసిన తరుణంలో కొందరు కడుపుమండి అడ్డుకొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసి బిల్లుపై గవర్నర్ చేత ఆమోదించే విధంగా చూడాలని కోరారు.

బీసీల నోటికాడ ముద్ద లాక్కున్న బీజేపీ, బీఆర్ఎస్

బీసీలకు ఇచ్చిన హామీకి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్10(నినాదం) : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించించడం దురదృష్టకరమని టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి%డ% ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి వీరాపురం రామలక్ష్మణ్ రావు,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జేబి శౌరి మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కులగణన చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించినట్టు గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు ఒక్కటై

బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్న సమయంలో కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. బీసీలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ సింగ్, కాంగ్రెస్ నాయకులు మోరె రమేష్, షేక్ నిసార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ పటిష్టానికి కృషి చేయాలి : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : ప్రతీ కార్యకర్త బిజెపి పార్టీ పటిష్టానికి కృషి చేయాలని, అందరి కృషితో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బల్దియాపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమల ఆధ్వర్యంలో మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీ నియమిం చారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి, నాగమణి, వరలక్ష్మి, డివిజన్ జిఎస్ సత్యవాణి, బీజేవైఎం ప్రెసిడెంట్ మహేష్, డివిజన్ ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్, జి ఎస్ అరవింద్ లకు రవికుమార్ యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతలు పొందిన ప్రతి ఒక్కరూ విధిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ మీకు సంబంధించిన ప్రతి బూతులో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలను , ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తూ వారిని భారతీయ జనతా పార్టీ వైపు చూసే విధంగా ఆకర్షించాలని తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుపుతూ, రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో శేరిలింగంపల్లి డివిజన్ లో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.

బీసీ రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది

ఎన్నికల హామీల్లో ప్రకారంగానే
42 శాతం బీసీ రిజర్వేషన్
విలేకరుల సమావేశంలో కార్పొరేటర్, బీసి
సంఘం నాయకులు కమర్తపు
మురళీ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ రావు

ఖమ్మం, అక్టోబర్ 10(నినాదం): కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కేబినెట్లో ఆమోదం పొందుపరిచి బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టిందని కార్పొరేట్, బీసీ సంఘం నాయకులు కమర్తపు మురళీ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పోతుందని తెలిపారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారంగానే 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ బీసీ రిజర్వేషన్ కు అడ్డుపడుతుందని

ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా బీసీ రిజర్వేషన్ బిల్లు ఆగే ప్రసక్తే లేదని అయన తెలిపారు. కేబినెట్ లో మంత్రులు బీసీ రిజర్వేషన్ బిల్లు పై చర్చ జరిగినా తర్వాత కోర్టులో పిటిషన్ వేసి వాదులను వినిపించి బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించుకుంటామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ జోహార ఫాతిమా, కార్పొరేటర్. సైదులు, మాజీ సర్పంచ్ దేవ్ సింగ్, ప్రసాదు, కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండానే
నోటిఫికేషన్ ఇవ్వడం కుట్రపూరిత చర్య
మండల బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట (నంగునూరు) నినాదం: 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు చట్టబద్ధత లేకుండానే ఎలక్షన్స్ నోటిఫికేషన్ వేసి సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పూరిత చర్యలు చేపట్టాడని బీఆర్ ఎస్ పార్టీ బీసీ నేతలు మండల పార్టీ అధ్యక్షులు, అనగోని లింగం గౌడ్ కోల రమేష్ గౌడ్, మండిపడ్డారు. కాంగ్రెస్ గవర్నమెంట్ జీవో 9 పేరిట బీసీలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. నంగునూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.బీసీ నాయకులకు మద్దతు తెలుపుతూ మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తు న్న విధానం కేవలం డ్రామా అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన మంత్రిని ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. ఇది బీసీల పట్ల ప్రభుత్వం ఎంత చులకన వైఖరి ప్రదర్శిస్తుందో తెలియజేస్తోందని ఆరోపించారు. జీవో 9 అమలు కాదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడిందని, అసెంబ్లీలోనే మాజీ మంత్రి హరీష్ రావు ఈ విష యాన్ని చెప్పినా, నాట కానికి శ్రీకారం చుట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారం టీలను అమలు చేయలేక పక్కా దారి పట్టించేందుకు ఈ నాటకం ఆడుతున్నారని వారు ఆరో పించారు. సమావేశంలో నాయకులు కిష్టారెడ్డి , వెంకట్ రెడ్డి, రంగు రాజు గౌడ్, జయ పాల్ రెడ్డి, చెలికాని మల్లేశం, వేణు చక్రవర్తి, చిన్న మల్లయ్య, వీరా గౌడ్, ఆనందం, కనకయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ

సిద్దిపేట దుబ్బాక (నినాదం) : దుబ్బాక ప్రధాన గ్రామదేవత అయిన శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల భూలక్ష్మి) అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం శు క్రవారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ పునఃప్రతిష్ఠా సందర్భంగా పలు శాస్త్రోక్త పూజలు, హోమాలు, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించబడ్డాయి. వేడుకలలో భాగంగా సద్గురు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్వయంగా హాజరై, యంత్రస్పర్శన, జపోధన వంటి పవిత్ర కర్మలను నిర్వహించి భక్తులకు అనుగ్రహమిచ్చారు. స్వామివారి ప్రవచనం శ్రోతలను ఆధ్యాత్మికంగా పరవశింపజేసింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య తో కలిసి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ స్వామివారి అనుగ్రహ భాషణంలో పాల్గొన్నారు

పాఠశాలలను సందర్శించిన డీఈవో రేణుక

వికారాబాద్, అక్టోబర్ 10(నినాదం) : జిల్లా పరిధిలో కొడంగల్ లోని రేగడి మైల్ వార్, ఉన్నత పాఠశాల,ఎంపీ పిఎస్ లను శు క్రవారం డి ఇ ఓ రేణుక దేవి సందర్శించారు. ముందుగా మధ్యాహ

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 11
అక్టోబర్ 2025

ఆలయాల నిర్మాణం కంటే నిర్వహణ అత్యంత ముఖ్యం

-మందిర నిర్మాణానికి సహకరించిన మాజీ మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు

-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) ఆలయాల నిర్మాణం కంటే నిర్వహణ అత్యంత ముఖ్యమని, మందిర నిర్మాణానికి సహకరించిన మాజీ మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్మించిన సత్యసాయి మందిరం, శ్రీ సత్యసాయి ఆడిటోరియం, సేవా సమితుల ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ట్రస్టు సభ్యులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఆశీర్వాదం ఇచ్చి సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణంలో తన సహకారం కోరిన వెంటనే నా శక్తి మేరకు సహకరించడం జరిగిందని,తెలంగాణ ప్రభుత్వంలో కెటిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని అనుమతులు మంజూరుచేయించి సహకరించారని అన్నారు. కేటీఆర్ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఉన్నా పని ఒత్తిడి వల్ల రాలేకపోయారని, నా ద్వారా ట్రస్టు సభ్యులకు,భక్తులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు అని అన్నారు. సేవా సంస్థల ద్వారా కార్యక్రమాలు నిర్వహించే వారికి మా సహకారం ఉంటుందని అన్నారు. ట్రస్టు సభ్యులు కెటిఆర్, నిరంజన్ రెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్, ఎడ్మ సత్యం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

బీసీ రిజర్వేషన్ల అమలుకు బీజేపీ, బిఆర్ఎస్ లు అడ్డంకులు కల్పిస్తున్నాయి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 10(నినాదం):
బీసీ రిజర్వేషన్ అమలుకు బీజేపీ, బి ఆర్ ఎస్ లు అడ్డంకులు కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, . కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి సుప్రీంకోర్టుకు వెళ్లడమా..? కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా...?పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా...? లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం గ్రామీణ స్థాయి నుండి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ సీజన్ 6 గ్రాండ్ ఫినాలే

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) :
నిజామాబాద్ జోన్ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ సీజన్ 6 గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించారు. నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్స్ కో-ఆర్డినేటర్లు, ఆర్ డీ హెడ్‌లు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజి మాట్లాడుతూ ఎంవోసి ప్రధాన నినాదం విద్యార్థులలో ప్రభావవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన విశ్వాసాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. పోటీ సమయంలో విద్యార్థులు అసాధారణమైన వక్తృత్వ నైపుణ్యాలు, చర్చా నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఒకరి అనుభవాల నుండి ఒకరు నేర్చుకోవడానికి పోటీ అభ్యాస వాతావరణాన్ని అందించింది. ఈవెంట్‌ను గొప్పగా విజయవంతం చేసినందుకు అతిథులు, తల్లిదండ్రులు పాల్గొనేవారికి యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమైన గమనికతో ముగిసింది, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, భవిష్యత్తు నాయకులుగా ఎదగడం కొనసాగించాలని ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజన్న లడ్డూ వివాదం..

- స్పందించిన మంత్రి కొండా సురేఖ

వేములవాడ, అక్టోబర్ 10(నినాదం) :
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో లడ్డూ ప్రసాదం నాణ్యత పై వస్తున్న ఆరోపణలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. రాజన్న ఆలయంలో లడ్డూ ప్రసాదం దుర్వాసన వస్తోందంటూ కొంతమంది ఆరోపణలు వ్యక్తం చేయగా విషయం మంత్రి దృష్టికి చేరింది. వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ ఇట్టి విషయమై సమగ్ర విచారణ చేపట్టి వివరాలు అందించాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగొద్దని, జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు అందించినట్లు తెలిసింది. ఆలయ ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారాల్లో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

బీసీ రిజర్వేషన్లు, వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనం

-బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

మునుగోడు అక్టోబర్ 10 (నినాదం): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను నిరసిస్తూ మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అలాగే బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకుల దిష్టి బొమ్మ దగ్గం చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని బీసీ సంక్షేమ సంఘం మునుగోడు. నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయని, తెలిపారు.ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నేపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదని, చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్ల జీవోపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడానికి బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా నిరసిస్తుందని, ఇది బీసీ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే, రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్న ప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గు చేటు అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ, బీసీలను బలి పశువులు చేశారని ఆయన మండిపడ్డారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు. బూడిదమల్లి కార్తున్ యాదవ్, యువజన సంఘం కార్యదర్శి అనగంటి కృష్ణ, వెంకటాచారి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో భారీగా బీసీల ధర్నా

మిర్యాలగూడ అక్టోబర్ 10(నినాదం) : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెట్టవలసిన న్యాయపర రిజర్వేషన్లు కోర్టు స్టే విధించడం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నాం బీసీలను బానిసలుగా చూస్తున్నటువంటి వారి బరధం పడతామని ఆయన హెచ్చరించారు రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా మేల్కొని మనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి రాజకీయ జెండాలు పక్కనపెట్టి బీసీలను సంఘటితంగా పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సలహాలు బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు .. ఈ కార్యక్రమంలో .. డాక్టర్ రాజు , చెక్క నాగేశ్వరరావు ,గాదెగొని మహేష్ గౌడ్, వినోద్,ఎర్రబెల్లి గంగాధర్, సురేష్ యాదవ్ ,రమేష్, కుకడపు సురేష్, జయరాజ్, చిరంజీవి, సైదులు, పాల్గొన్నారు

ఎస్జీటీ పోస్టులను తగ్గించే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

చేవెళ్ల అక్టోబర్ 10 (నినాదం):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్జీటీ పోస్టులను తగ్గించాలని నిర్ణయాన్ని విరమించుకోవాలనీ, ఎస్జీటీ రంగారెడ్డి జిల్లా యూనియన్ అధ్యక్షులు గణేష్ కార్యదర్శులు శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుతం ప్రస్తుతంప్రాథమిక పాఠశాలలోని, ఎస్జిటి పోస్టులు ఖాళీగా ఉన్న, ఎస్జీటీ పోస్టులను పిఈటిలుగా మార్చరనే నిర్ణయం ప్రభుత్వం విరమించుకోవాలని.ప్రతి హై స్కూల్లో పీఈటీలను నియమించాలనేది మంచి నిర్ణయమేనని,అన్నారు.ప్రాథమిక విద్య అనేది విద్యార్థి దశకు పునాది అని, ప్రాథమిక పాఠశాలలను ఎస్జీటీ పోస్టులు తగ్గిస్తే, ప్రాథమిక పాఠశాలలో విద్యను నిర్వీర్యం చేసినట్లు పోతుందని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, వారి స్థానంలో విద్యా వాలంటరీ నిర్మించడం అవసరమని, ఎస్జిటిలను పీటీలుగా మార్చాలి అనుకోవడం సరైనది కాదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల అభివృద్ధి కోసం పీఈటి లను నియమించాలనుకోవడం శుభ పరిణామం అని,కానీ కొత్త పోస్టుల ద్వారా నియమిస్తే నిరుద్యోగులకు లాభం చేకూరుతుంది అన్నారు జాతీయ విద్య విధానం 2020 ని అనుసరించి ప్రధానంగా ఫౌండేషనల్ లిటరసీ కి ప్రాధాన్యత నివ్వాలని మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం పై ప్రాథమిక పాఠశాలల భవిష్యత్తు నిరుపేద విద్యార్థుల నాణ్యమైన విద్యను అందుకోవాలనే కల ఆధారపడి ఉందన్నారు.జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా ప్రస్తుతం మన రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ నిర్ణయం తీసుకున్న ఈ తరుణంలో ఎస్జిటి పోస్టులను పిఈటిలుగా మార్చవద్దని డిమాండ్ చేశారు.

సమ సమాజ నిర్మాణమే సిఐటియు లక్ష్యం

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (నినాదం): సిఐటియు బాచుపల్లి మండల నాలుగో మహాసభలు ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. సిఐటియు గత మహాసభల అనంతరం మూడు సంవత్సరాలలో నిర్వహించిన కార్యక్రమాలు, ఆందోళన పోరాటాలను సమీక్షించుకుని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో చేయవలసిన ఆందోళన పోరాటాలను, కర్తవ్యాలను నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎర్ర అశోక్ పాల్గొని మహాసభను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సిఐటియు అంతిమ లక్ష్యం సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా 1970 సంవత్సరం ఐక్యత పోరాటాల నినాదంతో ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కార్మిక పక్షపాతిగా, కార్మిక అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో, దేశంలో అనేక కార్మిక అనుకూల చట్టాలు సాధించటానికి సిఐటియు తను వంతు బాధ్యతగా నిరంతరాయంగా కృషి చేసిందని కొనియాడారు. దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితుల్లో కార్మిక, కర్షకులు ఐక్యత పోరాటాలు తప్పనిసరి అని సిఐటియు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి ఐక్యత పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. నేడు సమాజంలో సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న కుల వివక్ష, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బాచుపల్లి మండలంలో సిఐటియు కార్మిక ఉద్యోగుల సమస్యల పట్ల పోరాటాలు నిర్మించి వారికి కనీస వేతనాలు, కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాలకు, సంఘాలకు సంబంధించిన కమిటీల నిర్మాణమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మహాసభను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వెంకట రామయ్య సంఘీభావంగా పాల్గొని మాట్లాడుతూ సిఐటియు నిబద్ధత నిర్మాణ దక్షతతో నే ప్రగతి నగర్ కాలనీ నిర్మాణం జరిగిందన్నారు. ఆనాటి ఆల్విన్ సిఐటియు ఎంప్లాయిస్ నాయకత్వంలో సిఐటియు ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి సారధ్యంలో సహచర కార్మికుల అందరం కలిసి ఆదర్శవంతమైన ప్రగతి నగర్ నిర్మాణం చేయటం జరిగిందన్నారు. కార్మికులందరూ ఐక్యంగా సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా హక్కుల్ని సాధించుకోవడం సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. ప్రస్తుతం నిజాంపేట కార్పొరేషన్ ప్రగతి నగర్ కాలనీ సకల సౌకర్యాలతో , పర్యావరణాన్ని కాపాడుతూ జన సాంద్రతకు అనుగుణంగా అభివృద్ధి చేయటంలో సిఐటియు నేర్పిన క్రమశిక్షణతోనే సాధ్యమైంది అన్నారు. నూతన సిఐటియు మండల కన్వీనర్ ఆర్ సంతోష్ మాట్లాడుతూ భవిష్యత్తులో సిఐటియు విస్తరణ లక్ష్యంగా కమిటీ అందర్నీ ఐక్యపరిచి పోరాటాలు నిర్మిస్తామని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్తులో సిఐటియు అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.మహాసభ వేదికపైకి నాయకులను సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ ఆహ్వానించి ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. కామ్రేడ్ ఆర్ సంతోష్ అధ్యక్షత వహించారు. నూతన నూతన కమిటీని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు ఐ రాజశేఖర్ ప్రకటించారు. సమన్వయ కమిటీ కన్వీనర్ గా ఆర్ సంతోష్, కమిటీ సభ్యులుగా పి.పెంటయ్య , ఎల్లమ్మ, శ్రీనివాస్, నాగలక్ష్మి, అంజి, కె లక్ష్మి, పి లక్ష్మి, మున్సిపల్ రంగం, భాగ్యలక్ష్మి, సోనీ అంగన్వాడి రంగం, మీనా, వెంకటేశ్వరి ఆషారంగం, ఎం నరసింహ, బాబు నాయక్ ఆటో రంగం, రమేష్ ,విశ్వనాథ్ ఆటో ట్రాలీ, భాస్కర్, సతీష్ బి సి డబ్ల్యూ, పి స్వామి స్ట్రీట్ వండర్స్ నుండి ప్రకటించారు. నూతన కమిటీ బాచుపల్లి మండలంలో సిఐటియు అభివృద్ధికి పునరంకితం కావాలని కాంక్షించారు. మున్సిపల్ యూనియన్ కార్యదర్శి పి పెంటయ్య మహాసభను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకురాలు ఎన్ ఎల్లమ్మ వందన సమర్పణ చేశారు. ఈ మహాసభల్లో జిల్లా నాయకులు ఎం శంకర్, సిఐటియు నాయకులు బాల వెంకటేశ్వరరావు, మున్సిపల్ నాయకులు మునిసిపల్ యూనియన్ నాయకులు బాల స్వామి, చెన్నయ్య, సత్యనారాయణ, వెంకన్న, శ్రీను, మనీ, లక్ష్మీ, పద్మ, వెంకటమ్మ, రత్నం తదితర రంగాల సంఘాల నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన

వికారాబాద్, అక్టోబర్ 10(నినాదం):
ఎమ్మార్పీఎస్, ఏం ఎస్ పి,ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్ పై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.అక్టోబర్ 13న వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 17న వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల్లో నిరసన ర్యాలీలు నిర్వయిస్తామని చెప్పారు. అక్టోబర్ 22న చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చారు. అనంతరం అనంతరం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా సమావేశాన్ని జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగలు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిపై తీవ్రంగా ఖండించారు. ఈ దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకూడదని అన్నారు. ఈ చర్యకు పాల్పడిన పాల్పడిన రాకేష్ కిషోర్, ఆయన వెనుక ఉన్న వారిపై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షులు బి, కృష్ణ మాదిగ, జింగుర్తి

వార్డు మెంబర్‌కు కూడా అవకాశం ఇవ్వొద్దు

-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం): రానున్న స్థానిక సంస్థలఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లోప్రతిపక్షాలకు వార్డు సభ్యుడు గెలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా మనంకష్టపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారంపెద్దమందడి మండల కేంద్రం నుంచి యువకులు రాకేష్, తన్వీర్ ల ఆధ్వర్యంలో 40మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువకుల భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగామారిందని, ప్రతి నిరుద్యోగి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో యువకులకు ఉద్యోగ కల్పన, నోటిఫికేషన్లు,ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పథకాలు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు నచ్చి తాముబీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీ జెడ్పిటిసివెంకటస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, టైలర్ రవి, రియాజ్,రాఘవేందర్, రామాంజనేయులు, బుచ్చన్న, వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆర్ వోబికి నిధులు ఇవ్వాలని సీఎంకు బీజేపీ ఎమ్మెల్యేల వినతి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) : నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. నిజామాబాద్ జిల్లాలో అడవి మామిడిపల్లి, మాదనగర్, అర్సపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ గా ప్రారంభించిన ఆర్ వో బిల కోసం రైల్వేశాఖ నిధులను విడుదల చేసిందని రాష్ట్ర ప్రభుత్వం నిధులను ఇవ్వకపోవడం వలన పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. పనులు ఆలస్యం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ ప్రధాన కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోతన్ కర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు

-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం):
కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ
11 అక్టోబర్
2025

వ్యక్తి వద్ద బంగారం తస్కరణ..
అదుపులోకి నిందితులు..రిమాండ్‌కు తరలింపు..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్10(నినాదం): మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తిని అద్దె ఆటోలో తీసుకెళ్లి మార్గమధ్యంలో అతని వద్ద ఉన్న బంగారపు ఉంగరాలను తస్కరించిన వ్యక్తులను కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడంతోపాటు వారి వద్ద నుంచి బంగారం రికవరీ చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ప్రాథమిక వివరాలు 1టౌన్ సీఐ కరుణాకర్ తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి.. ఈ నెల 3వ తేదీన మద్యం మత్తులో పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న నర్సయ్య అనే వ్యక్తిని సబ్బరపు ప్రవీణ్, సబ్బరపు వరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక కిరాయి ఆటోని ఆపి ఇంటి వద్ద దింపాలని ఆటోలో ఎక్కించుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో రామవరం బ్రిడ్జి వద్ద అతన్ని ఆటోలో నుంచి దించి ఆటో వెళ్ళిపోయాక నరసయ్య వేలుకి ఉన్న రెండు బంగారు ఉంగరాలు తస్కరించి పారిపోయారు. వారిపై కేసు నమోదు కాగానే శుక్రవారం వారిని పట్టుకుని వారి వద్ద నుండి దొంగిలించిన రెండు బంగారు ఉంగరాలని స్వాధీన పరచుకుని నిందితులని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పరచినట్టు వెల్లడించారు.

దాతల సహాయం ఆదర్శనీయం ఎంఈఓ పురందాస్

చేవెళ్ళ అక్టోబర్ 10 (నినాదం):చేవెళ్ల మండలంలోని ఎన్మేపల్లి పాఠశాలలో టీచర్ కమల, భర్త మనోహర్‌బాబు దంపతులు విద్యార్థులకు దుస్తులు, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పురందాస్ పాల్గొని విద్యార్థులకు నూతన దుస్తులు, షూస్ పంపిణీ చేశారు. దాతల దాతృత్వం ప్రశంసనీయం అని, విద్యార్థులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాజమల్లు కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

నల్లబెల్లి, అక్టోబర్ 10 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఇంగోలి రాజమల్లు అనారోగ్యంతో మృతి చెందగా, వారి మరణవార్త తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వ్యక్తిగతంగా నందిగామ గ్రామానికి వెళ్లి రాజమల్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆత్మస్థైర్యం కల్పించారు. రాజమల్లు గపార్టీకి, సమాజానికి చేసిన సేవలను రాణా ప్రతాప్ రెడ్డి గుర్తుచేసుకుంటూ ప్రజాసేవా తపనను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, మండల కార్యదర్శి మర్రి నాగరాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్, యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ, నందిగామ గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టుపెల్లి విజేందర్, పార్టీ నాయకులు జంగిలి వెంకటరాజు పద్మ, గుగులోతు బిక్షపతి, మెడిపెల్లి రమేష్, భూక్యా ప్రభాకర్, చెన్నయ్య, కుమారస్వామి, రవి, తల్ నాయక్, పైడి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన కృష్ణారెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం) మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం .పంతంగి గ్రామానికి చెందిన,అంతటి వెంకటేష్ గౌడ్-ఎల్లమ్మ కూతురు(లికిత - వంశీ గౌడ్)ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చలమల్ల కృష్ణారెడ్డి.

అయ్యప్ప స్వామి సన్నిధిలో 4వ రోజు అన్నదానం

కోదాడ, అక్టోబర్ 10 (నినాదం): తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూచనలతో నాలుగవ రోజు శుక్రవారం 240 మంది అయ్యప్ప మాలధారులు బిక్ష స్వీకరించారు. 58 రోజులపాటు అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నామని తప్పనిసరిగా దాతల సహకారం అందించాలని కోరారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించవలసిన వారు 9848220717 నెంబర్ కు సంప్రదించవలసిందిగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, పి.నరసింహారావు ,కక్కిరేణి ప్రభాకర్ ,గాదం శ్రీను, కుక్కడపు బాలకృష్ణ ,స్వాముల భక్తుల పాల్గొన్నారు.

పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన ప్రబుద్ధులు
-పీర్ల చావడి దొంగతనం కేసును చేదించిన పోలీసులు
-దొంగతనం చేసిన వ్యక్తే ఫిర్యాదు చేసిన వైనం

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) మంత్రాలు, జాతకాలు వంటివి చేసి వచ్చే సంపాదనతో తృప్తి చెందక దేవుళ్ళ సొమ్ము కాజేసి తిరిగి జాతకం చెప్పితన మహిమతో సొమ్ములు గుర్తించినట్లు ప్రజలను నమ్మించి దగా చేయడానికి కుట్ర చేసిన నిందితులు పోలీసులకు దొరికి పోయారు. శుక్రవారం వనపర్తి జిల్లాపోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వివరాలను వెల్లడించారు. చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో ఈ నెల 7న తేల్లవారు జాము 2:30 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల దావిడిలో ఉన్న ఇతడి పీర్లు (8), వెండి గొడుగులు (20), ఉయ్యాలలు (08), చైన్లు (04), కంటాలు (10), గుర్రాలు (05) దొంగతనం చేశారు. వాటి విలువ రూ.2, లక్షల16 వేలు అని దరఖాస్తు రాగా కేసు నమోదు చేశారు. సెప్టెంబర్ 21 అమావాస్య రోజు మధ్య రాత్రి పీర్ల దావిడికి వున్న తాళం తీసి చెక్క పేట్టెలో కట్టి ఉంచిన పీర్లను, వెండి ఆభరణాలను దొంగిలించి ఫిర్యాదారుడు నేరస్తుడి కారులో పెట్టుకొని, అనంతరం పీర్లదావిడికి తాళం వేసి పాషా అడ్డాకల్ మండలం కందూర్‌లో ఉన్నతనఇంటిలో పెట్టుకున్నాడు.

దొంగ తనం చేసినవిషయం గ్రామస్తులకు ఎవరికి తెలియక పోవడంతో ఎలాగైనా గ్రామస్తులకు తెలపాలని అక్టోబర్ 7 తెల్లవారుజామున నేరస్తులు కలిసి తాళం తీసి పీర్ల చావిడిలోవస్తువులను చిందరవందర చేసి సీసీ కెమెరాలు పగలగొట్టి పోలీసు కుక్కలుగుర్తు పట్ట కుండా ఉండాలని పీర్లచావిడి ముందు తెచ్చుకున్న కారం పొడిని చల్లి అటు నుంచి ఇంటికి వెళ్ళిపోయి ఎవరికి అనుమానం రాకుండా పీర్లచావిడిలో దొం గతనం జరిగిందని పోలీసులకు తప్పుడు దరఖాస్తు ఇచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాలతో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావుఆధ్వర్యంలోప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పాషా అతని స్నేహి తులను, కొంతమంది గ్రామస్తులను వివిధ కోణాల్లో తమదైన శైలిలో విచారణ చేయగా నేరస్థుడు పాషాపై అనుమానం రాగా వారిని విచారించగా వారు నేరం చేసినట్టుఒప్పుకున్నాడు.

ఆ తరువాత అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వా ధీనం చేసు కుని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలిం చారు. నేరస్తులైనషామీర్ పాషా, మంద్దాడి శివకృష్ణ, వనమల మురళీధర్, అనుకలి మహేష్ లది బెక్కెం గ్రామం చిన్నంబావి మండలం,ఈ కేసును ఛేదిం చడంలో ప్రతిభ చూపిన వనపర్తి సిఐ కృష్ణ య్య, సిసిఎస్ ఎస్సైలురామరాజు, జయన్న, చిన్నం బావి ఎస్సై జగన్ మోహన్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై శశిధర్, క్లూస్‌టీం ఎస్సై రవిసాగర్, పోలీసు సిబ్బం దిని ఎస్పీ క్యాషివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అబిన ధించారు. నేరస్తుని నుండి వెండిఆభరణాలు, ఇత్తడి పీర్లు,9.310 కిలోల వెండి,13.680 కిలోల ఇత్తడి ఆల్టో కారు, బజాజ్ డిస్కవరీబైక్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, చిన్నంబాయి ఎస్సై జగన్మోహన్, సిసిఎస్ ఎస్సైలు జయన్న, రామరాజు, పోలీస్సిబ్బంది తదితరులు ఉన్నారు.

సత్యసాయి బాబా అశీస్సులు అందరిపై ఉండాలి
మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 10 (నినాదం) : భగవాన్ సత్యసాయి బాబా ఆశీ స్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని సత్య సాయి సేవా సంస్థ వారి అధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, యడ్మ సత్యం లు హాజరై అలయాన్ని ప్రారంభించి సాయిబాబా కు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్య సాయి అశీస్సు లతో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలన్నారు. సాయి అనుగ్రహంతో ప్రజలు అన్ని కష్టాల నుండి బయటపడి శాంతి, సంప దలతో జీవించాలని బాబాను వేడుకున్నారు. ఆనంతరం సత్యసాయి సేవా ట్రస్ట్ చైర్మన్ గుబ్బ ఈశ్వరయ్య,సత్యసాయి సేవా సంస్థల నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ గుబ్బ శంకరయ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ జడ్పిటిసి నరసింహ,దారమోని గణేష్,సుశీల, వహీద్ ,శేఖర గౌడ్,శ్రీనివాసులు,రవి,జ్యోతయ్య, వెంకటయ్య,దేవయ్య,కృష్ణ, ఖాజా, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి.
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్

చేవెళ్ల అక్టోబర్ 10 (నినాదం): మున్సిపల్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ మాట్లాడుతూ ఈనెల 14,15 తారీకులలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాలలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ చేవెళ్ల ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరేష్ కోశాధికారి సిద్దమ్మ, ఉపాధ్యక్షులు దస్గిరి ,కిష్టయ్య ,జనార్దన్,బిల్ కలెక్టర్లు రంగా, రాఘవేందర్ ,ప్రశాంత్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

చింతపల్లి, అక్టోబర్ 10 (నినాదం) మండలంలోని వీటి నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణి స్త్రీల వివరాలు, హైరిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే , తదితర రికార్డులను పరిశీలించారు. వార్డు లో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. డెంగ్యూ ఆర్ డి టి కిట్ల నిల్వలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పదవీ విరమణ మహోత్సవం
ఎన్ నరసింహారావు పదవి విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం

మల్లర్ అక్టోబర్10 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ మండలం మల్లారం గ్రామంలోజడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, ఎన్. నరసింహారావు, పదవీ విరమణసన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమందికి విద్యార్థులకు విద్యను బోధన చేశానని పిల్లలందరూ బాగాచదువుకొని విద్యావంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటన్న స్కూల్‌పిల్లలను తోటి ఉపాధ్యాలను ఇక్కడి ప్రజలను ఇక్కడి వాతావరణం వదిలివెళ్లాలంటే ఎంతో బాధాకరంగా ఉందని ఆయన మాట్లాడారు అనంతరం ఆట పాటల తో నృత్యాలు డ్యాన్స్‌లు చేసి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లోరిటైర్డ్ హెచ్ఎం, మల్కా భాస్కర్ రావు, తోటి ఉపాధ్యాయలు మాజీ సర్పంచ్ గోనెపద్మ శ్రీనివాస్ రావు, కార్యదర్శి చేలక రాజు, కోట లింగయ్య, ,కారబరు శ్రీకాంత్ ,ఉపాధ్యాయులు, సుజాత, వాసవి, రాజేంద్ర ప్రసాద్,శ్రీధర్ , శ్రీనివాస్ బి మురళి మనోహర్ రావు, ఎస్.కె మే హారాజ్, యోగానందస్వామి, ప్రైమర్ హెచ్ఎం తిరుపతి, ఉపాధ్యాయులు సతీష్, విద్యార్థిని,విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10(నినాదం) వనపర్తి పట్టణం లోని 6వవార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త పొనకంటి కృష్ణయ్య అనారోగ్యంతో గురువారంరాత్రిమృతి చెందాడు. ఈ విషయం తెలు సుకున్న వనపర్తి శాసనస భ్యులు తూడిమేఘారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మృతి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణ, విభూది నారాయణ, బ్రహ్మంచారి, సక్క రాములు, నియోజక వర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వధూవరులను ఆశీర్వదించిన కృష్ణారెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 10 (నినాదం) మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం .పంతంగి గ్రామానికి చెందిన,అంతటి వెంకటేష్ గౌడ్-ఎల్లమ్మ కూతురు(లికిత - వంశీ గౌడ్)ల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చలమల్ల కృష్ణారెడ్డి.

ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను కించపరిచే వ్యాఖ్యలు చేసినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అక్టోబర్ 10 (నినాదం): ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యల వల్ల ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపరచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఫిర్యాదు చేయడం ఆయన జైలుకు పోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, నియోజకవర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావేద్, ముఫ్తి మొహమ్మద్ నజ్ముద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, ఆశ్రఫ్, ఉబైద్, మాజీ కౌన్సిలర్ ఎండి.మొయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జీద్ కమిటీ బాధ్యులు ఎంఎ.మతిన్, మహబూబ్‌అలీ బాబ, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.

తిరుమలాపూర్‌లో జిల్లెల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 (నినాదం) గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమికో న్నత పాఠశాలలో శుక్రవారం వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయ కుడు, ఏఐసిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తనయుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గోపాల్ పేట మం డల కాంగ్రెస్ పార్టీ జనరల్సె క్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడు కలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థు లతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు పంచారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు అధిరోహించి నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉంటూ నిం డు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జయన్న తిరుమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జయ్య, లోకేష్ రెడ్డి, పర్వతాలు, బాలీశ్వర్, కృష్ణయ్య, కావాలి అంజి తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప స్వామి సన్నిధిలో 4వ రోజు అన్నదానం

కోదాడ, అక్టోబర్ 10 (నినాదం): తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూచనలతో నాలుగవ రోజు శుక్రవారం 240 మంది అయ్యప్ప మాలధారులు బిక్ష స్వీకరించారు. 58 రోజులపాటు అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నామని తప్పనిసరిగా దాతల సహకారం అందించాలని కోరారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించవలసిన వారు 9848220717 నెంబర్ కు సంప్రదించవలసిందిగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, పి.నరసింహారావు ,కక్కిరేణి ప్రభాకర్ ,గాదం శ్రీను, కుక్కడపు బాలకృష్ణ ,స్వాముల భక్తుల పాల్గొన్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించిన పోలీసుల

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : అనునిత్యం ట్రాఫిక్ రద్దీతో కనిపించే నగరంలో పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లు వ్యాపార కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయి. అనేక వ్యాపార సముదాయాలకు అడ్డాగా మారి, ప్రజలు నడవడానికి కూడా వీలు లేనంతగా మారిపోయాయి. ఈ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజాసౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఫుట్ పాత్ లు చిరువ్యాపారులకు కేంద్రంగా మారాయి. వీటిపై దృష్టి పెట్టిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం దీప్తి శ్రీనగర్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సజావుగా సాగడానికి ఫుట్ పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. అనంతరం ఆల్విన్ ఎక్స్ రోడ్‌లో ఎంవిఐ కొండాపూర్, ఎఎంవిఐ మనోజ్ బృందం సమన్వయంతో ఆటో, రిక్షాలను తనిఖీ చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. చెల్లుబాటు అయ్యే పర్మిట్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, జిల్లా వెలుపల రిజిస్ట్రేషన్ల కోసం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు మొత్తం 12 ఆటోలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం విధించిన ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల రక్షణ కోసమేనని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ కూడా తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని, అప్పుడే ప్రమాదాలు నివారించగలమన్నారు.

ఆకుల శ్రీనివాస్‌ని పరామర్శించిన ఫాక్స్ చైర్మన్ మొండయ్య

మల్లర్, అక్టోబర్ 10 (నినాదం): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఇటివల బైక్ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరమార్శించారు. ప్రస్తుత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగ కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు
కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు

మల్లర్, అక్టోబర్ 10 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ మండలం విద్యుత్ బోరు బావుల మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్న మల్లర్‌రావు మండల రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మండలంలోని కొయ్యూరు గ్రామంలో(ఎస్పీఎం) ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల సెంటర్ ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేసినట్లు మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మలహాల్ రావు మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ చెడి పోయి రోజుల తరబడి వాటి మరమ్మతులు కాకుండా రైతులు దూరప్రాంతమైన కాటారం జంగేడు రేగొండ చిట్యాల వెళ్ళాల్సి వస్తుందని ఇట్టి విషయాన్ని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెల్లడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి కోయ్యూరులో ట్రన్స్ ఫార్మర్ (ఎస్పీఎం) మరమ్మతుల సెంటర్ మంజూరు చేసినట్లు తెలిపారు. మండలానికి ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ మంజూరు పట్ల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు హర్షం వ్యక్తం చేస్తూ రైతుల పక్షాన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పత్తి వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మునుగోడు అక్టోబర్ 10 (నినాదం): మునుగోడు నియోజకవర్గం, మర్ర